
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
రంగారెడ్డి
జిల్లా వార్తలు
బుధవారం 2 అక్టోబరు 2024



తహసీల్దార్‌గా వినయ్‌సాగర్ బాధ్యతల స్వీకరణ



మాడ్గుల, అక్టోబరు 1: మాడ్గుల నూతన తహసీల్దార్ కె.వినయ్‌సాగర్ సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేసి బదిలీపై మాడ్గులకు వచ్చారు. నూతన తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను పరిరక్షిస్తానని, ప్రజాసేవలో అంకిత భావంగా పనిచేస్తానన్నారు. భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు.

ఒక్కేసి పువ్వేసి.. చందమామ

- పూల పండగకు సిద్ధమైన ఆడపడుచులు
- నేటి నుంచి బతుకమ్మ వేడుకలు
- ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం..
- సద్దుల బతుకమ్మతో ముగింపు



శంకర్‌పల్లి మార్కెట్‌లో పూల కొనుగోళ్లు

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిఅర్బన్, అక్టోబరు 1 : బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఊరూరా సంబురాలు చేసుకునే రోజు రానే వచ్చింది. బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగియనుంది. యువతులు, ముత్తయిదువులు ఆడుతూ పాడుతూ అలరించే అరుదైన పండుగ బతుకమ్మ. ఇది ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగిపొర్లే సమయంలో ఈ పండగ వస్తుంది. భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ఆడపడుచులు సిద్ధమయ్యారు.



ఒక్కో రోజు ఒక్కో రూపంలో..

- మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ
- రెండో రోజు అటుకుల బతుకమ్మ
- మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ
- నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మ
- ఐదో రోజు అట్ల బతుకమ్మ
- ఆరో రోజు అలిగిన బతుకమ్మ
- ఏడో రోజు వేపకాయల బతుకమ్మ
- ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ
- తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ



తొమ్మిది రోజులు.. ప్రత్యేక నైవేద్యాలు

తొమ్మిది రోజుల పాటు రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీ యువకులు పాల్గొంటారు. చివరి రోజున సద్దుల బతుకమ్మ అంటారు. ఈ రోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు.



బొంరాస్‌పేట్ జడ్పీహెచ్‌ఎస్‌లో బతుకమ్మను పేరుస్తున్న ఉపాధ్యాయులు

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం

తొమ్మిది రోజుల బతుకమ్మ పండగలో మొదటి రోజు బతుకమ్మను ఎంగిలి పువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారి ఇంటి నుంచి పుట్టింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకుంటారు. చివరి రోజు సాయంత్రం ఆడపడుచులు బతుకమ్మను వాకిట్లో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరతారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడతారు. తొమ్మిది రోజుల పాటు వీరు రోజు బతుకమ్మలు చేసి ప్రతీ సాయంత్రం వాకిట్లో పెట్టి కలియతిరుగుతూ చప్పట్లు కొడుతూ ఆడుతారు. తర్వాత దగ్గరలో ఉన్న పుష్కరిణి, చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేస్తారు.





దసరాకు డబుల్ కానుక

అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ

- త్వరలో విధివిధానాలు ఖరారు
- గతంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులపై డైలమా!

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) : సొంతింటి కల సాకారం కోసం ఎన్నోఏళ్లుగా ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం తీపికబురు తెలిపింది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి కలలు దసరా నాటికి నిజం కాబోతున్నాయి. నిర్మాణం పూర్తయిన డబుల్‌బెడ్ రూమ్‌లను అర్హత ఉన్నవారికి దసరా కానుకగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా కలెక్టర్లతో మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్‌లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయిస్తామని ప్రకటించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటి రెండు రోజుల్లోనే ఖరారు చేస్తామని తెలిపారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే,



జిల్లాలో మొత్తం 6,677 రెండు పడగల గదుల ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని గతంలో లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 4,225, పట్టణ ప్రాంతంలో 2,452 ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే, నిధుల కొరత కారణంగా అప్పటి ప్రభుత్వం 2,741 ఇళ్లకు టెండర్లు పిలిచింది. ఇందులో 2,452 పూర్తయ్యాయి. గత ఎన్నికలకు ముందు లాటరీ పద్ధతిన 1988 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే, వీరందరికీ గృహపత్రాలు అందచేయలేదు. కొందరికి ఇంటినంబర్లు కూడా కేటాయించారు. అయితే, మీర్‌పేట్‌లో మినహా లబ్ధిదారులు ఎవరూ కూడా గృహ ప్రవేశాలు చేయలేదు. దాంతో ఇప్పుడు గతంలో లాటరీ ద్వారా ఎంపిక చేసినవారిని లబ్ధిదారులుగా ప్రభుత్వం పరిగణిస్తుందా? మళ్లీ కొత్తగా ప్రక్రియ మొదలు పెడుతుందా? అనేది తెలియడం లేదు. దీనిపై కొంత గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. అప్పటి ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు కూడా వచ్చాయి. లాటరీ విధానంతో చేపట్టినప్పటికీ దాన్ని నిర్వహించిన తీరుపై అభ్యంతరాలు వచ్చాయి. దాంతో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తెలియడం లేదు. అయితే, దసరా నాటికి అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తుదారులంతా సంతోషపడుతున్నారు.



చేవెళ్ల మండలం తల్లారం గ్రామంలో రంగు వెలిసిపోయిన గాంధీ విగ్రహం

మహాత్మా.. మన్నించు!

- గాంధీజీ విగ్రహాలు, చేతికర్రలు ధ్వంసం
- కనీసం రంగులు కూడా వేయని దుస్థితి
- గాంధీ పార్కుల్లో కనీస వసతులు కరువు
- నేడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

7

మహాత్ముడి విగ్రహాలకు ఆదరణ కరువైంది. ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల విగ్రహాలు శిథిలావస్థకు చేరినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. మరికొన్ని చోట్ల చేతికర్రలు, దిమ్మెలు ధ్వంసమయ్యాయి. అలాగే పలు పట్టణాల్లో గాంధీ పేరుతో ఏర్పాటు చేసిన పార్కుల్లో కనీస వసతులను కల్పించడం సైతం మరిచారు. నేడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఉన్నప్పటికీ విగ్రహాలకు కనీసం రంగులు వేసే పరిస్థితి లేకుండా పోయింది. ఉమ్మడి జిల్లాలోని గాంధీ విగ్రహాలు, వాటి తీరుతెన్నులపై ప్రత్యేక కథనాలు..



ప్రభుత్వాసుపత్రి భవనం పైభాగాన్ని పరిశీలిస్తున్న ఇంజనీర్ల బృందం

యాచారం ప్రభుత్వాసుపత్రికి తాత్కాలిక మరమ్మతులు

- పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీనివాస్
- ఇటీవల హాస్పిటల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్
- సమస్యలు విన్నవించిన వైద్యులు

యాచారం, అక్టోబరు 1 : యాచారం ప్రభుత్వాసుపత్రి భవనానికి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టనున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు డీఈ శ్రీనివాస్, ఏఈలు ఉస్మాన్, సిద్ధార్థలు తెలిపారు. కాగా, ఇటీవల ఆసుపత్రి భవనాన్ని కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పలుచోట్ల పెచ్చులూడటంతో రోగులు, వైద్యులపై పడిన సందర్భాలున్నాయి. దాంతో తీవ్ర ఇబ్బందుల పడుతున్నామని కలెక్టర్ దృష్టికి వైద్యులు తీసుకెళ్లారు. ఈమేరకు కలెక్టర్ ప్రభుత్వాసుపత్రిని సందర్శించి మరమ్మతులకయ్యే వ్యయంపై ఎస్టిమేషన్ వేసి నివేదిక ఇవ్వాలని ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఇంజనీర్ల బృందం ఆసుపత్రిని సందర్శించి మరమ్మతులు చేపట్టాల్సిన ప్రదేశాలను గుర్తించారు. ఇప్పట్లో కొత్త భవనం నిర్మించడం చాలా కష్టమని, ఉన్న భవనానికి తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు వెచ్చించి కొత్త హంగులు కల్పించాలని కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఇంజనీర్లు తెలిపారు.

రక్షకుడే.. భక్షకుడు!

- పాఠ్యపుస్తకాలు, బెంచీలు అమ్మజూసిన ప్రధానోపాధ్యాయుడు
- పట్టుకొని నిలదీసిన గ్రామస్తులు

7

రేవంత్‌ది తుగ్లక్ పాలన

- హైడ్రా పేరుతో పేదల్లో అలజడి
- ఆరు గ్యారంటీల అమలెక్కడ?
- కర్ణాటక ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి అభయ్ పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న అభయ్ పాటిల్

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 1: తెలంగాణలో రేవంత్‌రెడ్డి తుగ్లక్ పాలనకు తెరలేపాడని కర్ణాటకలోని బెల్గాం ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి అభయ్ పాటిల్ విమర్శించారు. షాద్‌నగర్ పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లో మంగళవారం సాయంత్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం నిర్వహించగా అభయ్‌పాటిల్ హాజరై మాట్లాడారు. సమీక్షా అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ పాలనను కొనసాగిస్తూ, అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనపై విసిగెత్తిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేయకపోగా.. హైడ్రా పేరుతో పేద ప్రజల్లో తీవ్ర అలజడి సృష్టిస్తున్నారని, ఆయన వైఖరి మార్చుకోకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కాగా, తెలంగాణలో బీజేపీ బలపడుతోందని, బీఆర్ఎస్ పాలనతో విసిగెత్తిన ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చినా ప్రస్తుత పాలనపై ఆలోచన చేస్తున్నారని, బీజేపీ ఒక్కటే నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తుందని భావిస్తున్న ప్రజలు పార్టీ సభ్యత్వాన్ని అడిగిమరీ తీసుకుంటున్నారని అభయ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల సభ్యత్వాలు దాటాయని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవి, జిల్లాల అధ్యక్షులు బొక్కా నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కొండయ్య, పద్మజారెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు చెంది మహేందర్‌రెడ్డి, భూపాలాచారి, వెంకటేష్ గుప్తా, కె.మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగ కార్మికులకు పథకాలను అందించాలి



మాట్లాడుతున్న రామ్మోహన్

ఆమనగల్లు, అక్టోబరు 1 : భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వాలు పథకాలందించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి కోటం రాజు కోరారు. నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకాలను బీమా కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే సంక్షేమబోర్డు ద్వారా నేరుగా వర్తింపజేయాలన్నారు. ఆమనగల్లులో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశానికి నాయకులు హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఆమనగల్లులో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తుల కొమ్ము కాస్తున్నాయన్నారు. ప్రతీ కార్మికుడు లేబర్ కార్డు తీసుకొని పథకాలు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐటీయూ ఏరియా కమిటీ కన్వీనర్ జె.పెంటయ్య, సంఘం అధ్యక్షుడు యాదయ్య, కార్యదర్శి యాదయ్య, కోశాధికారి చంద్రమౌళి, ఎండీ జహంగీర్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


కోనసీమను తలపించేలా..



పైన నీలాకాశం.. కింద పచ్చని వరుసగా ఉన్న కొబ్బరిచెట్లను చూస్తే ఈ ప్రాంతం కోనసీమలో ఏమైనా ఉందా అనే అనుమానం కలగక మానదు. కానీ ఈ ప్రదేశం మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ గండిపేట చెరువు సమీపంలోని ఓ వ్యవసాయక్షేత్రం. ఇక్కడ ఒకే ఎత్తులో గోడలా పెరిగిన కొబ్బరిచెట్లు పలువురిని కనువిందు చేస్తున్నాయి. 30 అడుగుల మేర పెరిగిన ఈ చెట్లు కోనసీమలోని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

\- మొయినాబాద్ రూరల్, అక్టోబరు 1

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30, 9.45,12.15,12.25,12.30 ,12.45,1.00,3.30,3.45, 3.45,4.00,4.15,6.45,7.00, 7.05,7.15,7.30,10.00, 10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30, 10.00,11.35,11.55,12.10,

ఏషియన్ జిపిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15, 11.35,11.55,12.15,2.20, 2.50,3.10,3.30,3.50,5.55, 6.25,6.45,7.05,7.25,9.30,10.00, 10.20,10.30,10.40,11.00
ఏషియన్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15, 12.40,2.20,2.50,3.50,5.55,6.25, 7.00,7.25,9.30,10.00,10.30,

శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · మెదక్ · మహబూబ్‌నగర్ · ఖమ్మం · కరీంనగర్ · నల్గొండ · రంగారెడ్డి · రాయచూర్

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	శ్వేష్న - కాటేదాన్ 2.00,9.00
వెంకటరమణ - కాచిగూడ (150-100/-50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తారక్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
... - ఖైరతాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50
పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm
పివిఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్
ఏషియన్ జిపిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
ఏషియన్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30
ఏషియన్ లక్ష్మి - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
రాఘువేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిపిఎస్ఎమ్ - మదీనగూడ	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సెక్టిస్ సత్య - కవాడిగూడ	రాఘువేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా హోల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	స్కైమాల్ - సనత్‌నగర్
ప్రిస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	సుధా - శాలిబండ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఉప్పల్ మాల్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	... - చింతల్

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

120వ సారి రక్తదానం


రక్తదానం చేస్తున్న సూర్యనారాయణ రావు

ఘట్‌కేసర్, అక్టోబరు 1: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన సిస్టా సూర్యనారాయణ రావు అలియాస్ బొట్టుసూరి మంగళవారం ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రిలో 120వ సారి రక్తదానం చేశాడు. మూడు నెలలు కాగానే రక్తదానం చేయడం ఆయన ప్రత్యేకత. ప్రతీ ఒక్కరు తరచూ రక్తదానం చేయడం వలన అనేక మందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

వనంలో చెట్ల నరికివేతపై అధికారుల ఆరా


షైల్వార్ రిజర్వు ఫారెస్టులో చెట్ల నరికివేతతో కొలతలు తీస్తున్న అధికారులు

బషీరాబాద్, అక్టోబరు 1: 'వనంలో చెట్లకేదీ రక్షణ?' శీర్షికన షైల్వార్ రిజర్వు ఫారెస్టులో నీలగిరి చెట్లపై గొడ్డలి వేటు అంటూ ఆంధ్రజ్యోతిలో సెప్టెంబర్ 29వ తేదీన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తాండూరు ఫారెస్టు రేంజ్ అధికారి రాజేందర్ మంగళవారం అటవీశాఖ సెక్షన్ అధికారి స్నేహ, బీట్ అధికారి మల్లప్పను చెట్ల నరికివేతకు గురైన అటవీ ప్రాంతానికి పంపించారు. వనంలో ఐదారు చెట్లు నరికివేతకు గురికావడంపై స్వయంగా గర్తించిన అధికారులు ఎఫ్ఆర్వోకు సమాచారం ఇచ్చారు. అనంతరం చెట్ల నరికిన మొదళ్లలో కొలతలు తీసి నమోదు చేసుకున్నారు. నీలగిరి ప్లాంటేషన్ పరిసర ప్రాంతంలో కలియతిరిగి చెట్లను పరిశీలించారు. ఎవరైనా చెట్లను నరికితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫారెస్ట్‌లో సరిహద్దుల సర్వే కొనసాగుతుందని, ఎక్కడైనా అటవీ భూముల్లో చెట్లను నరికి సాగుకు యత్నిస్తే అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఉపాధి కల్పనకు వృత్తి నైపుణ్య శిక్షణ


మరుగుదొడ్లను పరిశీలిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, అక్టోబరు 1: యువతకు వృత్తి నైపుణ్య శిక్షణిచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పాటుపడుతోందని 'టాస్క్' సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు, వెల్దండ, తలకొండపల్లి మండలాల్లో మంగళవారం రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. వెల్దండ గురుకులంలో ఐక్యత ఫౌండేషన్ మరమ్మతులు చేయించిన వాష్ రూమ్‌లను పరిశీలించారు. సుంకిరెడ్డిని విద్యార్థినులు, టీచర్లు, స్థానికులు అభినందించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆయనకు తెలపగా త్వరలోనే పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలకు శ్రీకారం చుట్టిందని సుంకిరెడ్డి చెప్పారు. ఏర్పడబోయే ఫోర్త్‌సిటీలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అధ్యక్షతన రూ.200కోట్లతో 150 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో 21 కోర్సులు అందిస్తామన్నారు. యువత సాంకేతికంగా ప్రపంచంతో పోటీపడాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం అన్నారు. టాస్క్ ద్వారా త్వరలో కల్వకుర్తి, మహబూబ్‌నగర్, ములుగు, నర్సాపూర్‌లలో మల్టీస్కిల్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో లింగంగౌడ్, పంతుల, శ్రీరాములు, అనిల్‌గౌడ్, శ్రీను, సురేశ్‌రెడ్డి, రమేశ్‌నాయక్, అభినవ్‌రెడ్డి, రవి, మల్లయ్య, కొండల్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, భరత్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదే

మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, అక్టోబరు 1: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న విధంగా ఒక్క సంక్షేమ పథకాన్నైనా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా? అని మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు రూ.2లక్షల పంటల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వానికొస్తున్న ఆదరణ ఓర్వలేకే బీజేపీ నాయకులు దొంగదీక్షలు చేస్తున్నారన్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో కేటీఆర్ హైడ్రాను డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ పార్టీలకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డినే గజినీ అంటున్నారని, మరి ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ఏమవుతారో బీజేపీ నేతలే చెప్పాలన్నారు. వారు ఎన్ని ఆటలు ఆడినా ప్రజలు కాంగ్రెస్‌వైపే ఉంటారని గుర్తుంచుకోవాలని కేఎల్లార్ స్పష్టం చేశారు.

తుక్కుగూడ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలి


ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న హేమలతాగౌడ్

మహేశ్వరం, అక్టోబరు 1: హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న తుక్కుగూడ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీని తన నివాసంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ బరిగెల హేమలతారాజుగౌడ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీ మాట్లాడుతూ అభివృద్ధిలో తుక్కుగూడ వెనకబడిందని, ఎంపీగా తనవంతు నిధులిచ్చేందుకు కృషిచేస్తానన్నారు. రావిరాల చెరువులో చేపలుపట్టుకొని జీవించే గంగపుత్రులకు చేపల వేటకు అవసరమైన సామగ్రి అందజేస్తానని చెప్పారు. ఎంపీని కలిసిన వారిలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్, బీజేవైఎం అధ్యక్షుడు రాకేష్‌గౌడ్, నాయకులు టి.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, శివరాజ్, నవీన్‌కుమార్, శ్రీశైలం, సురేష్ ఉన్నారు.

తాపీమేస్త్రీ కొడుకు డీఎస్సీలో టాప్


డీఎస్సీ ర్యాంకర్ చెన్నయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

చౌదరిగూడ, అక్టోబరు1: మారుమూల గ్రామ యువకుడు, తాపీమేస్త్రీ కుమారుడు ప్రభుత్వం సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో ప్రథమ ర్యాంక్ సాధించాడు. జిల్లేడ్-చౌదరిగూడ మండలం ఎల్కగూడకు చెందిన బోయ కళమ్మ-వెంకటయ్య దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కొడుకు చెన్నయ్య, రెండో కుమారుడు అంజయ్య. చెన్నయ్య టెన్త్ వరకు ఇంద్రనగర్ జడ్పీహెచ్ఎస్‌లో, ఇంటర్ మొగిల్‌గిద్ద ప్రభుత్వ కాలేజీలో చదివాడు. డీఎడ్ పరిగిలోని పల్లవి కాలేజీలో పూర్తిచేశాడు. ఎస్జీటీ పోస్టుకు సొంతంగా ప్రిపేర్ అయి మొదటి ర్యాంక్ సాధించాడు. ర్యాంకర్ చెన్నయ్యను మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ సన్మానించారు. నాయకులు రాజు, వెంకట్ నర్సింహారెడ్డి, బందెయ్య, బల్వంతరెడ్డి, వేణుగోపాల్, భాస్కర్ పాల్గొన్నారు.

నాలుగో ర్యాంక్ సాధించిన ప్రసన్న


ప్రసన్న

కేశంపేట: సంతాపూర్‌నకు చెందిన కె.బాలరాజు-మంజుల దంపతులు కూతురు కె.ప్రసన్న డీఎస్సీలో సత్తా చాటింది. డీఎస్సీ-ఎస్జీటీ విభాగంలో నాలుగో ర్యాంక్ సాధించింది. ప్రసన్న పదో తరగతి వరకు కొత్తపేట జడ్పీ పాఠశాలలో చదివింది. షాద్‌నగర్‌లో ఇంటర్, హైదారాబాద్‌లోని నేరెడ్‌మెట్ ప్రభుత్వ కాలేజీలో డీఈడీ పూర్తిచేసింది.

మహాత్మా.. మన్నించు!


వికారాబాద్ మున్సిపల్ పార్కులో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహాత్ముడి విగ్రహాలకు కనీస నిర్వహణ కరువైంది. పలు చోట్ల విగ్రహాలు ధ్వంసమవుతున్నా.. పట్టించుకునే వారు కరువయ్యారు. నేడు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహాలు, పార్కుల తీరుపై ప్రత్యేక కథనాలు..

- గాంధీజీ విగ్రహాలు, చేతికర్రలు ధ్వంసం
- కనీసం రంగులు కూడా వేయని దుస్థితి
- గాంధీ పార్కుల్లో కనీస వసతులు కరువు
- నేడు జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి

పెద్దేముల్, అక్టోబరు 1: పెద్దేముల్ మండల పరిధిలో మండల కేంద్రంలో ఒకే ఒక గాంధీజీ విగ్రహం ఉంది. అది పూర్తిగా శిథిలమై కింద పడిపోయే పరిస్థితికి చేరింది. చేతిలో కర్రలేదు. విగ్రహం నిలబడే స్థితిలో లేదు. శిథిలమైన విగ్రహానికి తీగకట్టి నిలబడేలా చేశారు. ఆయన జయంతి, వర్ధంతి వచ్చినపుడు మాత్రం పలువురు రాజకీయ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. ఫొటోలు దిగి అక్కడితో మరిచిపోతున్నారు. శిథిలావస్థకు చేరినా కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేద్దామనే ఆలోచనే లేకుండా పోయింది. రాజకీయాల కోసం ఊరూరా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నా.. వాటి నిర్వహణను మాత్రం గాలికి వదిలేస్తున్నారు. గాంధీ జయంతి రోజైనా పెద్దేముల్ మండల కేంద్రంలో నూతన విగ్రహం ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రంగులకు నోచుకోని దుస్థితి

చేవెళ్ల: చేవెళ్ల మండల పరిధిలోని తల్లారం పంచాయతీ సమీపంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహం కనీసం రంగులకు నోచుకోవడం లేదు. చాలా సంవత్సరాల క్రితం గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న ఈ విగ్రహానికి రంగులు వేయకపోవడంతో వెలసిపోయి దర్శనమిస్తోంది. ఏడాదికి ఒకసారి జయంతివేడుకలు నిర్వహించినప్పటికి విగ్రహానికి మాత్రం రంగులు వేయడం మరిచారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడు జాతిపిత మహత్మా గాంధీజీ విగ్రహం జయంతి రోజైనా కనీస అలంకరణకు నోచుకోకపోవడం పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

విరిగిన కర్రతో విగ్రహం


అవుషాపూర్‌లో చేతిలో విరిగిన కర్రతో..

ఘట్‌కేసర్ రూరల్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుషాపూర్‌లోని సాముహిక భవనం ఎదుట ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం చేతిలో కర్ర విరిగి చాలా రోజులు అవుతున్నా నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పట్టించుకోవడం లేదు. దీంతో విరిగిన కర్రతో గాంధీ విగ్రహం దర్శనమిస్తోంది. గతంలో ఈ విషయాన్ని గ్రామస్తులు పలుమార్లు పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినా కర్రను మాత్రం మార్చలేదు. ఇప్పటికైన మహాత్ముడి విగ్రహం చేతిలో మంచి కర్రను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పెద్దపూర్, కల్కోడ గ్రామాల్లో ..


పెద్దపూర్ గ్రామంలో చేతిలో కర్ర లేకుండా, కల్కోడలో ఎడమచేయి విరిగి ఇలా..

మర్పలి : జయంతి వస్తే తప్ప మహాత్ముడి విగ్రహాల వైపు అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలా ఎవరూ కన్నెత్తి చూడరు. కొన్ని గ్రామాల్లో విగ్రహాలు విరిగిపోయినా పట్టించుకునేవారే కరువయ్యారు. కోరు. గాంధీ జయంతి సందర్భంగా అవే విగ్రహాలకు రంగులతో ముస్తాబు చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించడం ఆనవాయితీ. మండలంలోని పెద్దపూర్, కల్కోడ గ్రామాల్లో గాంధీజీ విగ్రహాల చేతిలో కర్ర లేకుండా, చేయి విరిగి అందవిహీనంగా దర్శనమిస్తున్నాయి.

గాంధీ పార్క్‌లో సౌకర్యాలు నిల్


వికారాబాద్ గాంధీ పార్కు

వికారాబాద్: వికారాబాద్ పట్టణంలోని మున్సిపల్ పార్కు గాంధీ పార్కుగా ప్రసిద్ధి. 1954లో అప్పటి మున్సిపల్ చైర్మన్ ముద్ద వీరమల్లప్ప మున్సిపల్ పార్కులో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి మున్సిపల్ పార్కును గాంధీ పార్కుగా పిలుస్తున్నారు.

ప్రాంతీయ వార్తల కోసం పార్కుకు

సాయంత్రం ఆరు అయితే చాలు పట్టణ ప్రజలు గాంధీ పార్కుకు వెళ్లేవారు. ఇక్కడ ఓ స్తంభానికి రేడియో ఏర్పాటు చేయించారు. సాయంత్రం 6.10 గంటలకు వచ్చే ప్రాంతీయ వార్తలు, రాత్రి 7.05 గంటలకు వచ్చే జాతీయ వార్తలు విన్న తర్వాతనే అక్కడి నుంచి ఇళ్లకు వెళ్లేవారు. అప్పట్లో వికారాబాద్ పట్టణంలో పదిలోపే రేడియోలు ఉండేవి. తర్వాత కాలంలో రేడియోలు టీవీలు ప్రతీ ఇంటికి వచ్చేశాయి. దీంతో పార్కుకు వచ్చే వారికి సంఖ్య రోజు రోజుకు తగ్గుతూ వచ్చింది. ఈ పార్కులో సుమారు 30 సంవత్సరాల పాటు రేడియో ఎక్కడ జరిగిన విషయాలైనా ఈ ప్రాంత ప్రజలకు వినిపించింది. ఈ వార్తల కోసం పట్టణం మొత్తం అక్కడి వచ్చి వినే వారంటే అతిశయోక్తి కాదు.

కర్ణాటక, మహారాష్ట్ర ప్రయాణికులకు విడిది

పక్క రాష్ట్రాల వారు సైతం ఈ పార్కును విడిదిగా వాడుకునేవారు. కర్ణాటక, మహరాష్ట్ర నుంచి తిరుపతి వెళ్లడానికి వచ్చే ప్రయాణికులు ఉదయం వేళలో వికారాబాద్ రైల్వే జంక్షన్ దిగేవారు. రైళ్ల ఆలస్యంగా ఉన్నవారు పక్కనే ఉన్న గాంధీ పార్కులో సేదదీరేవారు. ఈ పద్ధతి ఇప్పటికీ కొనసాగుతున్నా.. భవిష్యత్తులో జహీరాబాద్ తాండూరు రైల్వేలైన్ పూర్తయితే వారు కూడా ఇక్కడికి వచ్చే అవకాశాలు తగ్గనున్నాయి.

సౌకర్యాలు కరువు

అయితే పార్కులో కనీస సౌకర్యాలు లేక పోవడంతో పార్కుకు వచ్చేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. పార్కులో తాగేందుకు నీటితో పాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానంగా అక్కడి చెట్లపై ఉండే గబ్బిలాలు పార్కును పూర్తిగా పాడు చేస్తున్నాయి. ఏ రకమైన చర్యలు చేపట్టినా పరిస్థితి మారడం లేదు.

గాంధీ పేరుతో హిందీ పండితుడు



పరిగి, అక్టోబరు 1: వికారాబాద్ జిల్లా పరిగిలో మరో 'గాంధీ' ఉన్నారు. మహాత్ముడి స్ఫూర్తితోనే ఆయన తల్లిదండ్రులు ఆయనకు గాంధీజీగా నామకరణం చేశారు. దోమ మండల కేంద్రానికి చెందిన గుబ్బ కిష్టమ్మ, రాజయ్య దంపతులకు 1940లో మగ సంతానం పుట్టడం, చనిపోవడం జరుగుతూ వచ్చిందట. అలా ఈ దంపతుకుల నలుగురు మగసంతానం జన్మించిన తర్వాత అందరూ చనిపోయారట. జాతిపిత మహాత్మాగాంధీ 1948, జనవరి 30న చనిపోయారు. ఆ తర్వాత గుబ్బ కిష్టమ్మ, రాజయ్య దంపతులకు మరో సంతానం 1948, సెప్టెంబర్ 12న మగబిడ్డకు జన్మించారు. అప్పుడు ఆ తల్లిదండ్రులు జాతీపిత గాంధీజి స్ఫూర్తితో తమ ముద్దుల కొడుకుకి గాంధీ అని నామకరణం చేశారు. గాంధీ దోమలో ప్రాథమిక విద్య, పరిగిలో ఉన్నత విద్యను అభ్యసించగా హిందీ పండిట్ ఉద్యోగం వచ్చింది. గాంధీ ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా 15 ఏళ్లుగా హిందీ భాషా అభివృద్ధికి సేవలందిస్తున్నారు.

కులవృత్తుల నుంచి కార్పొరేట్ రంగాన్ని తొలగించాలి

ఎంఎస్ఎంఈ సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, అక్టోబరు 1: కుల వృత్తుల్లో కార్పొరేట్ రంగాన్ని నిర్మూలించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. బీసీ, ఎంబీసీల జీవనోపాధికి ఎంఎస్ఎంఈ 2024 పాలసీ సవరణలో బీసీలు, మహిళలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. బీసీల ఆర్థిక స్వావలంబనకు ప్రణాళిక రూపొందించి ఆదుకోవాల్సిన అవసరముందన్నారు. ఫెడరేషన్లు నామ్‌కే వాస్తేగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఎంఎస్ఈఎం సమావేశానికి ఎమ్మెల్యేను ప్రత్యేక ఆహ్వానితుడిగా ప్రభుత్వం ఆహ్వానించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తుల్లోకి కార్పొరేట్ రంగం రావడంతో బీసీల బతుకులు రోడ్డున పడుతున్నాయన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, వాటిని ఇతర అవసరాలకు దారిమళ్లించడం తప్ప పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. క్షౌరశాలలు, రజక వృత్తిలోకి కూడా కార్పొరేట్ కంపెనీలు రావడంతో నాయీ బ్రాహ్మణులు, రజకులు రోడ్డున పడ్డారన్నారు. పేదల పథకాలు, నిధులను బ్యూరోక్రాట్లు కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ, పేదల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. వడ్డెర వృత్తిలోకి కూడా కార్పొరేట్ రంగానికి ఎలా అనుమతులిస్తున్నారని ఉన్నతాధికారులను ఆయన ప్రశ్నించారు. మూసీ మాస్టర్ ప్లాన్‌లో రజకులకు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. కుల వృత్తులతో జీవిస్తున్న బీసీ, ఎంబీసీల బతుకులు ఆగమ్యగోచరంగానే మారాయని, వారి సంక్షేమానికి కేటాయించిన నిధులను వారికే వెచ్చించాలని ఎమ్మెల్యే కోరారు.

మహేశ్వరం ఏఎంసీ పాలకవర్గం ఎప్పుడు?

మహేశ్వరం, అక్టోబరు 1: ఏడు నెలలుగా మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలకవర్గం లేక రైతులకు సేవలందడం లేదు. పాలకవర్గం ఏర్పాటుకు రైతులు ఎదురు చూస్తున్నా రు. మార్కెట్ కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని మహేశ్వరం, కందుకూరు మండలాల రైతు లు కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్ఆర్‌ను, ఇతర నేతల ను ఆశ్రయిస్తున్నారు. ఏఎంసీలకు రిజర్వేషన్లను ప్రభుత్వం 2015-16లోనే ప్రకటించింది. ఇబ్రహీంపట్నం ఏఎంసీ నుంచి 2015లో ఏర్పాటైన మహేశ్వరం మార్కెట్ కమిటీకి రెండుసార్లు జనరల్ లేడీ, ఒక సారి జనరల్, నాలుగోసారి ఎస్టీ జనరల్, ఐదో విడత జనరల్ లేడీకి రిజర్వ్ చేశారు. ప్రస్తుతం ఎస్టీ జనరల్‌కు చైర్‌పర్సన్ పదవి వరించనుంది. కందుకూరు, మహేశ్వరం మండలాల కాంగ్రెస్ నాయకులు పదవికి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఏఎంసీ చైర్మన్ పదవి ఇప్పటికి మూడుసార్లు కందుకూరు మండల నేతలకే వరించింది. ఈసారి పదవి దక్కించుకునేందుకు మహేశ్వరం మండల నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

రేసులో ఉన్న గిరిజన నేతలు వీరే

మహేశ్వరం మండలానికి చెందిన అంగోత్ కృష్ణానాయక్, నెనావత్ రాజునాయక్, పాండునాయక్, అంద్యానాయక్, రాములునాయక్‌లు, కందుకూరు మండలానికి చెందినఆంజనేయులునాయక్, లచ్చ్యానాయక్, కృష్ణానాయక్ ఏఎంసీ చైర్మన్ పదవికి పోటీ పడుతున్నారు. కృష్ణానాయియక్, రాజునాయక్‌లు రాష్ట్రస్థాయి నేతలతో వారి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పాలకవర్గం ఏర్పాటులో కేఎల్లార్ కాలయాపన చేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి.

డయల్ 100 ఫిర్యాదులపై నిర్లక్ష్యమొద్దు

మర్పల్లి, అక్టోబరు 1: డయల్ 100పై వచ్చిన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించొద్దని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులు, పెండింగ్ కేసులను పరిశీలించారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. మండలంలో అత్యధికంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కళాబృందాలతో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతరం స్టేషన్‌లో సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, మోమిన్‌పేట్ సీఐ నవీన్‌కుమార్, మర్పల్లి ఎస్సై సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.


హెచ్ఎం గోవిందును నిలదీస్తున్న గ్రామస్థులు

రక్షకుడే.. భక్షకుడు!

పాఠ్యపుస్తకాలు, బెంచీలు అమ్మజూసిన ప్రధానోపాధ్యాయుడు

పట్టుకొని నిలదీసిన గ్రామస్థులు

షాబాద్, అక్టోబరు 1: ఓ ప్రధానోపాధ్యాయుడు పాఠశాల వస్తువులను అమ్మి సొమ్ముచేసుకుంటుండగా గ్రామస్థులు పట్టుకున్నారు. మంగళవారం షాబాద్‌లోని జడ్పీ బాలుర పాఠశాలలోని పాత పుస్తకాలు, బెంచీలు, ఇతర సామగ్రిని హెచ్ఎం గోవిందు అమ్మజూశాడు. దీంతో గ్రామస్థులు అతడిని నిలదీసి పోలీసులకు ఫిర్యాదు కోసం వెళ్లారు. ఈ లోపు హెచ్ఎం పాత పుస్తకాలు, సామగ్రిని అమ్మేందుకు ఈ నెల 23న తీర్మానించినట్లు రిజిస్టర్‌లో రాసి తోటి టీచర్ల సంతకాలు తీసుకున్నాడు. ఉపాధ్యాయులను నిలదీయగా.. మంగళవారమే సంతకాలు చేశామని అంగీకరించారు. దీనిపై డీఈవోకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులన్నారు. టీసీలకు, గెజిటెడ్ సంతకాలకు హెచ్ఎం రూ.500 వసూలు చేస్తున్నాడని గ్రామస్థులు తెలిపారు. బదిలీ అయిన టీచర్లకు సర్వీసు బుక్కులిచ్చేందుకు సైతం డబ్బు వసూలు చేశాడనే ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే హెచ్ఎం గోవిందు రాజేంద్రనగర్‌లో పనిచేసినప్పుడు కూడా బియ్యం, ఇతర సామాన్లు అమ్ముకున్నాడనే ఆరోపణలున్నాయి.

చల్లగా బతకాలి.. అందరినీ బతికించాలి



ధారూరు, అక్టోబరు 1: చల్లగా బతకాలి.. అందరినీ బతికించాలనేది ప్రకృతి మనకు నేర్పించిన పాఠమని ఇన్‌చార్జి డీపీవో సంధ్యారాణి తెలిపారు. ధారూరు బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఎక్కడా లేని విధంగా పూలను పూజించే గొప్ప పండుగ అని, ఇది తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ లక్ష్మి, ధారూరు జడ్పీ కార్యదర్శి అంజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం, సమీకృత వసతి గృహాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి

- ముందుకు వచ్చిన హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్
- మోడల్ సమీకృత భవనానికి రూ.120కోట్లు
- కొడంగల్‌లో కొనసాగుతున్న భవన నిర్మాణ పనులు
- ఈ నెలలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం..!


సీఎంకు చెక్కు అందజేస్తున్న వీయాట్రిస్, హెచ్‌కేఎం ప్రతినిధులు


మార్కెట్ యార్డులో భవన నిర్మాణ పనులు

కొడంగల్, అక్టోబరు 1: రాష్ట్రంలో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం, సమీకృత వసతి గృహల ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. అందులో భాగంగా కొడంగల్‌లో పైలెట్ ప్రాజెక్టు ఎంపికతో సమీకృత గురుకుల పాఠశాలల ఏర్పాటుకు కొడంగల్ శివారులోని పాత కొడంగల్‌లో 20 ఎకరాలు కేటాయించారు. ఇందుకు రూ.120కోట్లకు పైగా నిధులతో భవన నిర్మాణంతో ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. హరేరామ, హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేందుకు కొడంగల్‌లో ప్రారంభించనున్నారు. ఇందుకు కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో దాదాపు రూ.11కోట్ల వ్యయంతో భవన నిర్మాణం పనులను వేగవంతంగా చేపడుతున్నారు. ఇప్పటికే రూ.6.4కోట్లు అల్పాహారం అందించేందుకు ఫౌండేషన్ సభ్యులు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి విరాళం అందజేశారు. ఈ పథకాన్ని ఈ నెల చివరిలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

చురుగ్గా కొనసాగుతున్న పనులు

కొడంగల్ మార్కెట్ యార్డు ఆవరణలో మధ్యాహ్న భోజనం, అల్పాహారం కోసం భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. అందుకు అవసరపడే నిధులు వీయాట్రిస్, హెచ్‌కేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా రూ.6.4కోట్లు ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డికి అందించగా, సింగరేణి ద్వారా రూ.2కోట్లు హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో చేపడుతున్నారు. భవన నిర్మాణం, వంట యంత్రాలు, పాఠశాలలకు చేరవేసేందుకు ఆటోలకు నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. కొడంగల్ నియోజకవర్గం నుంచి వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల్, నారాయణపేట్ జిల్లాలోని కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండుమాల్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించనున్నారు. ఫౌండేషన్ ద్వారా 312 పాఠశాలల్లోని 28వేల మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందనుంది.

సమీకృత గురుకుల ఏర్పాటు

కొడంగల్‌లో సమీకృత గురుకులాల ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మొదటగా కొడంగల్‌లో పూర్తి చేసి తాండూర్ ఇతర నియోజకవర్గాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను దౌల్తాబాద్, బురాన్‌పూర్ తదితర ప్రాంతాల్లో నిర్మాణానికి రూ.25కోట్లకుపైగా నిధులు మంజూరు చేశారు. రాష్ట్రంలోనే మోడల్‌గా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు ఒకే దగ్గర ఏర్పాటు చేసేందుకు సీఎం నిర్ణయించారు. ఇందుకు వసతి గృహల ఏర్పాటుకు కొడంగల్ శివారులోని పాత కొడంగల్‌లో 20ఎకరాల భూమిని కేటాయించారు. సమీకృత గురుకులాల ఏర్పాటు కోసం దాదాపు రూ.120 కోట్లకుపైగా నిధులు అవసరం ఉన్నట్లు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్న భోజనం, అల్పాహారం, సమీకృత గురుకులాలతో పాటు ఇతరాత్ర పనులకు రూ.500 కోట్లకుపైగా నిధులతో సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో బతుకమ్మ వేడుక


కందుకూరు : నేదునూరు ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయినులు


చౌదరిగూడ జెడ్పీహెచ్ఎస్‌లో బతుకమ్మకు పూజలు

కందుకూరు/కడ్తాల్/ఆమనగల్లు/యాచారం/చేవెళ్ల/మంచాల/మాడ్గుల/చౌదరిగూడ/షాబాద్, అక్టోబరు 1: నేదునూరులో ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలల్లో విద్యార్థినులు మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు పూలతో బతుకమ్మలు పేర్చి స్కూల్ ఆవరణలో ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణుప్రియ మాట్లాడారు. సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలను కడ్తాలలోని ఫార్చ్యూన్ బటర్ ఫ్లైస్కూల్లో నిర్వహించారు. ఉపాధ్యాయినులు, విద్యార్థినులు వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు, కో-ఫౌండర్ రమేశ్‌లు వేడుకను ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం


యాచారం ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

వరకు బతుకమ్మ సంబురాలు కొనసాగాయి. విద్యార్థినుల కోలాటం, దాండియా, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ నాంపల్లి, వైస్‌ప్రిన్సిపాల్ రంగారావు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆమనగల్లులోని గిరిజన బాలికల హాస్టల్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. హెచ్‌డబ్ల్యూవో గోపాల్, టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు. జెడ్పీ బాలికల పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం రామలక్ష్మి, కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ వేడుకలను ప్రారంభించారు. ఆమనగల్లులోని వివేకా విద్యాభారతి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుక నిర్వహించారు. ప్రిన్సిపాల్ మహమూద్,కరస్పాండెంట్ శ్రీనువాస్, టీచర్లు పాల్గొన్నారు. యాచారం మండలంలోని జడ్పీ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చేవెళ్ల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినులు బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. అనంతరం లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ పుష్కరిణిలో బతుకమ్మలను వదిలారు. మంచాల మండలం జాపాల జెడ్పీ స్కూల్లో విద్యార్థినులు బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బతుకమ్మ సంబరాల్లో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో వేడుక నిర్వహించుకున్నారు. మాడ్గుల మండలం నల్లచెర్వు పాఠశాలలో బతుకమ్మ వేడుక నిర్వహించారు. చౌదరిగూడలోని ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం సునీత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుక నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటపాటలతో గడిపారు. హెచ్ఎం మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం కల్పించాలన్నదే వేడుక ఉద్దేశ్యం అన్నారు. టీచర్లు శంకర్‌గౌడ్, లావణ్య, కల్యాణి, పార్వతి, రజని, లీలామోహన్, శివలింగమ్మ, నరేందర్, కుషాల్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకను షాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల్లో జరుపుకున్నారు. విద్యార్థినులు బతుకమ్మలతో పాఠశాలకు వచ్చారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.


ఇబ్రహీం పట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు


జాపాల జెడ్పీ పాఠశాలలో బతకుకమ్మ సంబరాలు


షాబాద్ సరస్వతీ శిశుమందిర్‌లో బతుకమ్మ వేడుక


ఆమనగల్లు బాలికల పాఠశాలలో బతుకమ్మ వేడుకలు


కడ్తాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, టీచర్లు

క్రైం కార్నర్

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

యాచారం, అక్టోబరు 1: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని నల్లవెల్లితండాకు చెందిన భాస్కర్ కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. తన సమస్యలు తీరవని ఇంట్లో ఉరేసుకున్నాడు. కేసు నమోదు చేసుకున్నామని ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

బైక్ చోరీ.. పోలీసులకు ఫిర్యాదు

శంషాబాద్ రూరల్, అక్టోబరు 1: బైక్ చోరీ అయిన ఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శేరిగూడ బడరాయపల్లికి చెందిన న్యాయవాది బుడుగు విజయ్‌కుమార్ ఈ నెల 26న తన బైక్(టీఎస్07 హెచ్‌జడ్ 2016)ను ఎస్బీఐ ఏటీఎం పాలమాకుల ఎక్స్ రోడ్డు వద్ద పార్క్ చేశాడు. బస్సులో అఫ్జల్‌గంజ్ కోర్టుకు వెళ్లాడు. తిరిగి రాత్రి వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. దీంతో అతడు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీజేపీ దొంగ దీక్షలను రైతులు నమ్మరు


మాట్లాడుతున్న శేఖర్‌యాదవ్

శంషాబాద్ రూరల్ అక్టోబరు 1: బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలోనూ రుణమాఫీ చేయలేదని, కాంగ్రెస్ అమలుచేస్తున్న సబ్సిడీలు వంటివి ఇవ్వడం లేదని కాంగ్రెస్ శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ అన్నారు. రుణమాఫీపై బీజేపీ నాయకులు చేస్తున్న దొంగదీక్షలను రైతులు నమ్మరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, అభివృద్ధిని ఓర్వలేక బీజేపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారన్నారు. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామాచేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు.

విద్యార్థులు స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలి


విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, గైడ్‌లు అందజేస్తున్న శ్రీకాంత్, మహేందర్

కందుకూరు, అక్టోబరు 1: ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఎంఎస్ ద్వారా మంజూరు చేస్తున్న స్కాలర్‌షిప్‌లు సద్వినియోగం చేసుకోవాలని యూత్ ఫర్ సేవ వలంటీర్ మొగిళ్ల శ్రీకాంత్ కోరారు. మంగళవారం కందుకూరు, నేదునూరు ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, గైడ్స్‌లను అందజేశారు. ఎన్ఎంఎంఎస్‌పై విద్యార్థులకు వివరించారు. యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో దేవరకొండ, కల్వకుర్తి ప్రాంతాల్లోని 25ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకం అమలు జరుగుతోందన్నారు. విద్యార్థులకు నెలకు వెయ్యి చొప్పున వారి బ్యాంకు ఖాతాలో వేస్తారన్నారు. కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ వలంటీర్లు ఎలిమినేటి ప్రవీణ్‌గౌడ్, కె.అభిలాష్, వినయ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కడ్తాలలో గాంధీ జయంతి వేడుకలు



మాట్లాడుతున్న గంప వెంకటేశ్

కడ్తాల్, అక్టోబరు 1 : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కడ్తాలలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తామని డీసీసీబీ డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేశ్ తెలిపారు. కడ్తాలలో మంగళవారం గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. వెంకటేశ్ మాట్లాడుతూ కడ్తాలలో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఉదయం 8:30గంటలకు నిర్వహించే వేడుకలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేశ్ కోరారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ, యువజన సంఘం అధ్యక్షుడు వీరేంద్రగుప్తా తదితరులు పాల్గొన్నారు.

టాటా సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, అక్టోబరు1:ఇబ్రహీంపట్నంలోని యూపీఎస్‌లో మంగళవారం టాటా సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, బస్తీవాసులు 200 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోషకాహారం తీసుకుంటే రోగాలు రావని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నిర్మల, టాటా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం మహిళలకు వరం


ఎల్పీజీ సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న స్వామి

షాబాద్, అక్టోబరు 1: మహాలక్ష్మి పథకం పేదమహిళలకు వరంలాంటిదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి అన్నారు. మంగళవారం చందన్‌వెల్లిలో గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. పేదల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. నాయకులు రాఘవచారి, రాంచందర్‌రావు, నర్సింహులు, అప్పలి కిష్టయ్య, గడీల కిష్టయ్య, వెంకటయ్య, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రాణులకు నీరే జీవనాధారం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి, అక్టోబరు1: ప్రాణులకు నీరే జీవనాధారమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మండల పరిషత్‌లో మంగళవారం వివిధ గ్రామాల మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ పూర్తిచేసిన తాగునీటి సరఫరా సహాయకులకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మంచినీటి సహాయకులు గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించాలన్నారు. నీరు వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మంచి నీటి సహాయకులకు శిక్షణివ్వడం మంచి పరిణామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకయ్యగౌడ్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ హారిక, ఏఈ వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

ఘనంగా ఆశా డే

కేశంపేట, అక్టోబరు 1: స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మంగళవారం ఆశా డేను ఘనంగా నిర్వహించారు. ఆశాలు చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే, తల్లులకు, పిల్లలకు టీకాలు వేయించడంలో వారి పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ఆశాలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజారత్నం, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, డాక్టర్ నిఖిత, ఉపేందర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



రేషన్ కార్డు లబ్ధిదారులకు త్వరలో సన్న బియ్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, అక్టోబరు 1: రేషన్ కార్డున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లింగంధనలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేస్తుందన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేస్తామని తెలిపారు. ఇప్పటికే 80శాతం మంది రైతులకు రుణమాఫీ చేశామని, కుటుంబ నిర్ధారణానంతరం రూ.2లక్షల మాఫీ చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. మంత్రి కొండా సురేఖకు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు శాలువాతో సత్కరిస్తే బీఆర్ఎస్ సోషల్ మీడియా మంత్రిని అసభ్యకరంగా ట్రోలింగ్ చేసిందని, ఇలాంటి సోషల్ మీడియాను, యూ ట్యూబ్‌లను నియంత్రించబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గూడ వీరేశ్, మాజీ జడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి, జగదీశ్వర్, ఆనంద్‌కుమార్, రాంరెడ్డి, గిరిధర్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రమేష్, భాస్కర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు భక్తిభావాన్ని ఎంచుకోవాలి

ప్రజలు భక్తితో శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. తొమ్మిదిరేకులలో కిషన్ ప్రభు ధర్మప్రచార సమితి ఆధ్వర్యంలో భగవద్గీత, విష్ణు సహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భక్తిభావం అలర్చుకుంటే ముక్తికి మార్గం దొరుకుతుందని అన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.
O.S. No. 97 of 2024

Between:
Smt. M. Mahalakshmi ...Plaintiff
AND
P. Lakshmipathi & others ...Defendants

To.
1. Smt. P. Uma Maheswari, D/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 50 Years, Occ: Household, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.
2. P. Venkatachala Pathi, S/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 52 Years, Occ: Army, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.

NOTICE

Please take notice that the above named Plaintiff have filed the above suit No. O.S. No. 97/2024, for Declaration, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C. at Hyderabad against the Sl No. 1 & 2 and two others, and the same is posted on 17-10-2024. You are required to appear before the Hon'ble Court on 17-10-2024 at 10.30 A.M. either personally or through an Advocate, failing which the matter will be decided on the material available.

By the Order of the Court
Pawan Kumar Agarwal
Advocate
Counsel for the Petitioners
Phone: 9246530236

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.
I.A. No. 128 of 2024
In
O.S. No. 97 of 2024

Between:
Smt. M. Mahalakshmi ...Petitioner/Plaintiff
AND
P. Lakshmipathi & others ...Respondents/Defendants

To,
1. Smt. P. Uma Maheswari, D/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 50 Years, Occ: Household, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.
2. P. Venkatachala Pathi, S/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 52 Years, Occ: Army, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.

NOTICE

Please take notice that the above named Petitioner have filed the above I.A. No. 128/2024, U/o 39 Rule 1 & 2, R/w. Section 151 of CPC in O.S. No. 97/2024, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C. at Hyderabad against the Sl No. 1 & 2 and two others, and the same is posted on 17-10-2024. You are required to appear before the Hon'ble Court on 17-10-2024 at 10.30 A.M. either personally or through an Advocate, failing which the matter will be decided on the material available.

By the Order of the Court
Pawan Kumar Agarwal, Advocate
Counsel for the Petitioners
Phone: 9246530236

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.
I.A. NO. 129 OF 2024
In
O.S. No. 97 of 2024

Between:
Smt. M. Mahalakshmi ...Petitioner/Plaintiff
AND
P. Lakshmipathi & others ...Respondents/Defendants

To,
1. Smt. P. Uma Maheswari, D/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 50 Years, Occ: Household, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.
2. P. Venkatachala Pathi, S/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 52 Years, Occ: Army, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.

NOTICE

Please take notice that the above named Petitioner have filed the above I.A. No. 129/2024, U/s. 151 of C.P.C., R/w. Section 94 of C.P.C., in O.S. No. 97/2024, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C. at Hyderabad against the Sl No. 1 & 2 and two others, and the same is posted on 17-10-2024. You are required to appear before the Hon'ble Court on 17-10-2024 at 10.30 A.M. either personally or through an Advocate, failing which the matter will be decided on the material available.

By the Order of the Court
Pawan Kumar Agarwal, Advocate
Counsel for the Petitioners
Phone: 9246530236

నైపుణ్యంతోనే మెరుగైన సేవలు

కేశంపేట, అక్టోబరు 1: పనుల నైపుణ్యంతో మెరుగైన సేవలు అందుతాయని మండల ప్రత్యేకాధికారి రాజారత్నం అన్నారు. ఇప్పలపల్లి రైతు వేదికలో మంగళవారం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో పంచాయతీ మంచినీటి సహాయకులకు బోరు పంపు మరమ్మతు, ఎలక్ట్రిక్ సింగిల్ ఫేస్ మోటార్ల, ప్యానల్ బోర్డు రిపేర్, ప్లంబింగ్, పైప్‌లైన్ లీకేజీ రిపేర్లపై శిక్షణ ప్రారంభించారు. నాలుగు రోజులు శిక్షణ ఇస్తామని ప్రత్యేకాధికారి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, ఏఈలో నాగమణి, ప్రదీప్ ప్రవళిక పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వకుంటే బీఆర్ఎస్ మహాధర్నా


మాట్లాడుతున్న దశరథ్ నాయక్

కడ్తాల్, అక్టోబరు 1: దసరా లోపు రైతులకు రైతు భరోసా, మృతిచెందిన రైతుల కుటుంబాలకు రైతు బీమా, పాడిరైతులకు బకాయి పాలబిల్లులు చెల్లించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. కడ్తాలలో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రజాసమస్యలపై ఉద్యమ కార్యాచరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. దశరథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి వంచన చేస్తోందని మండిపడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు హైడ్రాను తెచ్చి పేదల ఇళ్లను కూల్చి భయాందోళనలకు గురిచేస్తుందని ఆరోపించారు. ఎకరాకు రూ.15వేల రైతు భరోసా 9 నెలలు గడిచినా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం బీమా ప్రీమియం కట్టక చెందిన రైతు కుటుంబాలకు బీమా కూడా రావడం లేదన్నారు. సమావేశంలో నాయకులు గంప వెంకటేశ్, గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, ఆనంద్, సేవ్యానాయక్, రామకృష్ణ, జోగు వీరయ్య, మంగళపల్లి నర్సింహ, వెంకటేశ్, పాండునాయక్, ముత్యాలు, అంజి, బిక్షపతి, భీమన్, మహేశ్, లక్ష్మణ్, శ్రీను, రాజు, శ్రీకాంత్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిత్యాన్వేషణతో ముందుకు సాగాలి

ఆమనగల్లు, అక్టోబరు 1: ఉపాధ్యాయులు నిత్యాన్వేషణతో ముందుకు సాగి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్ కోరారు. ఆమనగల్లు బాలికల పాఠశాలలో మంగళవారం జిల్లాస్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డులు అందుకున్న వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీచర్లు విద్యావతమ్మ, విద్యావతి, కనకదుర్గ, బాబులాల్‌లను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రామలక్ష్మి, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు విజయలక్ష్మి, స్వాతి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం


సూర్యప్రకాశ్‌ను అభినందిస్తున్న జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, అక్టోబరు 1: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని కోల్పోయి ఛీత్కారానికి గురవుతోందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని, అందుకు ఎమ్మెల్సీ ఉపఎన్నిక, ఎంపీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి అధికారాన్ని, డబ్బును కుమ్మరించినా కల్వకుర్తి సూర్యలత కాటన్ మిల్లు కార్మిక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థి ఆనంద్‌ను కాదని బీఆర్ఎస్ మద్దతుదారు సూర్యప్రకాశ్‌ను గెలిపించారన్నారు. ఆమనగల్లులో మంగళవారం విలేకరులతో జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఆరు గ్యారంటీల్లో కాంగ్రెస్ ఒక్కటీ సరిగ్గా అమలు చేయలేదన్నారు. ప్రజల్లోని వ్యతిరేకతను దృష్టి మళ్లించడానికే హైడ్రా పేరుతో డ్రామాకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన పనులే తప్ప కొత్తగా ఒక్క పనీ చేయలేదన్నారు. ఇకపై ఎన్నిక ఏదైనా బీఆర్ఎస్‌దే విజయమని, స్థానిక ఎన్నికల్లో కల్వకుర్తిలో కాంగ్రెస్ గల్లంతు ఖాయమని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు అనురాధపత్యనాయక్, దశరథ్, బాలస్వామి, రూపం వెంకటరెడ్డి, వెంకటేశ్, శ్రీనునాయక్, పంతూనాయక్, రమేశ్‌నాయక్, రాములు, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జైపాల్ పరామర్శ

బావిలో పడి మృతిచెందిన చెర్కూర్‌కు చెందిన కేశమోని లక్ష్మమ్మ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జైపాల్ పరామర్శించారు. కల్వకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.5వేల సాయం అందజేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి


విద్యార్థులకు వాలీబాల్ కిట్, జెర్సీలు అందజేస్తున్న వెంకటేష్‌గౌడ్

మొయినాబాద్ రూరల్, అక్టోబరు 1: విద్యార్థులు విద్య తో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడాకారులకు తనవంతు సహకారం అందిస్తానని బీజేపీ ఓబీసీ చేవెళ్ల నియోజకవర్గ కార్యదర్శి ఎల్గని వెంకటేష్‌గౌడ్ అన్నారు. బాకారం జాగీర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళ వారం వాలీబాల్ కిట్, జెర్సీలను అందజేశా రు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య, క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు తేవాలనే సమకారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీచర్లు, మాజీ సర్పంచ్ సుధాకర్, భిక్షపతి గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

తలకొండపల్లి/చౌదరిగూడ, అక్టోబరు 1: జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రికెట్ పోటీలకు వెల్జాల జెడ్పీ పాఠశాల విద్యార్థులు బి.కార్తీక్, టి.శివశంకర్ ఎంపికయ్యారు. జోనల్ స్థాయి క్రికెట్ టోర్నిలో వెల్జాల పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్తీక్, శివశంకర్ ప్రతిభ చూపారు. అండర్-14లో జిల్లా జట్టుకు వీరు ఎంపికైనట్లు హెచ్ఎం నసీమా, పీడీ పరమేశ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగే జిల్లా స్థాయిలో జరిగే టోర్నమెంట్‌లో వారు పాల్గొంటారన్నారు. చౌదరిగూడ మండలం బీసీ గురుకులం, చౌదరిగూడ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్ఎం సునీత, గురుకుల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తెలిపారు. అండర్-14 బాలురు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ అంశాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన కార్తీక్, శివశంకర్




పోటీలకు ఎంపికైన ఇంద్రనగర్ బీసీ గురుకుల విద్యార్థులు

అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రమేష్

కందుకూరు, అక్టోబరు 1: అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమాజ్‌వాది పార్టీ మండల అధ్యక్షుడు పొడిపాల రమేస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పార్టీ నేతలతో రోగులకు పడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది ఎలా నడుచుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు విషజ్వరాలు వస్తున్నాయన్నారు. రోగాల నివారణకు గ్రామాల వారీగా వైద్యాధికారులు వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డి.యాదగిరి, కె.మహేందర్, నల్లి కృష్ణ, మహేందర్‌గౌడ్, తేరటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

● **తలకొండపల్లి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి కోరారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వీడాలన్నారు. గట్టిప్పలపల్లిలో మంగళవారం సీపీఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో స్థానిక సమస్యలు, పార్టీ బలోపేతం విషయాలపై చర్చించారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన భూములు అక్రమంగా ఆక్రమించి అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకొని తిరిగి ఆ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వాలని కోరారు. సీపీఎం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు పి.అంజయ్య, వెంకటయ్య, దుబ్బ చెన్నయ్య, గుమ్మడి కురుమయ్య, యాదయ్య, దైవనందం, కృష్ణయ్య, నర్సింహ్మ, సాయిలు, పాల్గొన్నారు.

యాచారం: నందివనపర్తిలో సరస్వతీ దేవి ఆలయంలో ఈ నెల 3 నుంచి దేవీశరన్నవ రాత్రోత్సవాలు జరుపుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. రోజూ అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహిస్తామన్నారు.

● **శంకర్‌పల్లి:** పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. శంకర్‌పల్లి 11వ వార్డులో గ్రామసభ నిర్వహించి సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. స్వచ్ఛతా హీ సేవ -2024 పై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను వేరు చేసి చెత్తబండిలోనే చెత్తను వేయాలన్నారు. పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

ఉరేసుకొని వ్యక్తి బలవన్మరణం

ఆదిభట్ల, అక్టోబర్ 1: సెల్‌ఫోన్ విషయంలో అన్నతమ్ములు గొడవపడి తమ్ముడు ఉరేసుకున్న ఘటన మంగళవారం రావిరాలలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్‌కు చెందిన రాకేష్, ప్రవీణ్‌కుమార్ సోదరులు. మహేశ్వరం మండలం రావిరాల వద్ద కొంగరకుర్దులోగల సుబ్బరాజు సెంట్రింగ్ యార్డులో పనిచేస్తున్నారు. రెండు రోజుల క్రితం సోదరులు సెల్‌ఫోన్ గొడవపడ్డారు. అన్న రాకేష్ మరో చోటకు పనికివెళ్లాడు. ప్రవీణ్‌కుమార్(22) సెంట్రింగ్ యార్డ్ పక్కనున్న మామిడి తోటలో ఉరేసుకున్నట్లు యార్డ్ యాజమాని రాకేష్‌కు చెప్పాడు. రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.